# శ్రీ రామ చంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

మార్చి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 2


ప్రణామములు,

దేశములోని మారుమూల ప్రాంతాలకు చేరుతున్న ఈ సంచిక, ఎక్కువమంది అభ్యాసీలచే చదవ బడుచున్నందుకు, మాకు చాల ఆనందముగా నున్నది. జోన్ల నుండి వచ్చే వార్తా విశేషాల సంఖ్య పెరుగుతూనే ఉంది. వీటిని సంగ్రహించి కూర్పు చేయడానికి నిజంగా సంతోషంగా ఉంది.

జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మాస్టరుగారు తీరికలేకుండా ఉన్నారు, ప్రయాణిస్తూనే ఉన్నారు. ఈ సంచిక ముద్రణ పూర్తయ్యేనాటికి వారు ఉత్తర భారతంలో ప్రయాణిస్తూనే ఉన్నారు.

ఈ ప్రస్తుత సంచికలో, పూజ్య లాలాజీగారి పుట్టినరోజు వేడుకలు, ZIC/CIC ల సెమినార్లు, అభ్యాసీల శిక్షణా కార్యక్రమాలు, VBSE కార్యక్రమాలు మరియు బెంగుళూరులో యువతకు నిర్వహించిన సెమినార్, కొన్ని ముఖ్యమైన వార్తా విశేషాలు. "కాంతి కేంద్రాలు" విభాగంలో షాజహాన్‌పూర్ ఆశ్రమం గురించి ముఖ్యంగా వ్రాయబడినది. ఏప్రిల్ 30వ తేదీన విడుదల కానున్న "విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వర్ల్డ్" రెండవ సంపుటి మాస్టరుగారు మనకిచ్చే మరొక బహుమతి.

మే, 2009 సంచికకు, వార్తావిశేషాలు పంప వలసిన ఆఖరు తేదీ ఏప్రిల్ 15, 2009. వార్తా విశేషాలన్నీ, ఫోటోలతో సహా, మీ ZIC ల ద్వారా పంపవలెనని గుర్తుంచుకోండి.

గౌరవాభిమానాలతో,

ఎడిటోరియల్ సభ్యులు

## జనవరి మరియు ఫిబ్రవరి 2009 - మాస్టరుగారి యాత్ర

సంక్రాంతి పండుగకు, మాస్టరుగారు **చెన్నై**లో ఉన్నారు. సెలవుల్లో చాలామంది అభ్యాసీలు మణపాక్కం ఆశ్రమానికి వచ్చారు. ఈ పండుగ దినాల్లో మాస్టరుగారు అనేక వివాహాలు జరిపారు. జనవరి 19వ తేదీ వారు **"రామాపురం"** వెళ్ళారు. (ఈ ఆశ్రమానికి 1991లో వారు ప్రారంభోత్సవం చేశారు.) అక్కడ సత్సంగ్ నిర్వహించి, ఒక గంట ప్రయాణపు దూరములో నున్న **"చిత్తూరు"** ఆశ్రమానికి వెళ్ళారు. చేరిన వెంటనే అక్కడ చేరిన 1100 మంది అభ్యాసీలకు సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తర్వాత, వారి కోసం సిద్ధం చేసిన కాటేజీకి ప్రారంభోత్సవం చేశారు.

అభ్యాసీలతో మాట్లాడుతూ, మరణాన్ని రైలు ప్రయాణీకులతో పోల్చి చెప్పారు. మనం రైలు ప్రయాణం చేస్తు న్నప్పుడు, తోటి ప్రయాణీకులు దిగుతుంటారు, కొత్తవారు ఎక్కుతుంటారు. ఎవరిని గురించీ మనము పట్టించు కోము. అదే విధంగా, మన హితులూ, సన్నిహితులూ మరణించినప్పుడు, మన అంతర్గత, ప్రశాంతత, స్వచ్ఛత మార్పు చెందని విధంగా మనముండాలి.

కొద్ది విశ్రాంతి తర్వాత ఆ సాయంత్రం మరో సత్సంగ్ నిర్వహించి, మాట్లాడారు. మార్పును అంగీకరించడానికి, మనందరమూ ధ్యానం చెయ్యాలని ప్రోత్సహించారు. 20వ తేదీ ఉదయం సత్సంగ్ నిర్వహించి, తిరుపతి వెళ్ళారు.

**తిరుపతి** చేరిన వెంటనే, ఆశ్రమంలో సమావేశమైన 1500 మందికి సత్సంగ్ నిర్వహించి, ప్రసంగించారు. వారు కాటేజీలో ఎంతో సంతోషంగాను, ఉల్లాసంగాను ఉన్నారు. జనవరి, 2009 "ఎఖోస్ ఇండియా" వార్తా సంచికలో ప్రచురింపబడిన ఫోటోగ్రాఫ్, వారిని గత స్మృతుల్లోకి తీసుకెళ్ళింది. మధ్యాహ్న భోజనం తర్వాత, చిత్తూరు వెళ్ళారు. మరుసటి రోజు ఉదయం తిరిగి చెన్నై వెళ్ళారు.








### అహమ్మదాబాద్



మాస్టరుగారు జనవరి, 23వ తేదీ అహమ్మదాబాద్ చేరారు. 24 వ తేదీ ఉదయం మాస్టరుగారు "అదలాజ్ ఆశ్రమం" చేరే సరికే ధ్యానమందిరంలో కూర్చొని, అభ్యాసీలు నిశ్శబ్దంగా ఉండటాన్ని ఇష్టపడ్డారు. సత్సంగ్ తర్వాత, సోదరి రంజనా మెహతా మధురమైన భజనలు ఆలపించారు. ఆ సాయంత్రం మాస్టరు గారు విశ్రాంతి తీసుకుంటారేమోననుకున్నాము. కాని ఆశ్చర్యంగా తానక్కడ ఉన్న సమయములో 5 సిట్టింగులు ఇస్తానన్నారు. అభ్యాసీలకు, కార్యకర్తలకు ఇదొక ఖచ్చితమైన సందేశాన్ని తెల్పుతోంది. మిషన్ పనిచెయ్యడంలోని ఆవశ్యకతను గుర్తించి, అలవాటు చేసుకోవాలని, మరియు మన జీవితంలో ఆధ్యాత్మిక విభాగానికి అత్యధిక ప్రాముఖ్యత నివ్వాలని గుర్తించాలి.



26వ తేదీ ఉదయము సత్సంగ్ తర్వాత మాస్టరుగారు, సాంప్రదాయ గుజరాతి డ్యాన్స్, గార్బా మరియు రాస్ అనే నృత్యాన్ని తిలకించారు. గుజరాత్ మరియు పరిసర రాష్ట్రాలనుండి వచ్చిన 140 మంది ప్రిసెప్టర్ల సమావేశాన్ని ఏర్పరచుటకు, మాస్టరుగారు నిశ్చయించారు. వారికి సత్సంగ్ నిర్వహించారు, ప్రసంగించారు. అప్పటికి అలసిపోయారు. కొద్ది విశ్రాంతి తర్వాత ఆ సాయంత్రం ప్రశాంతంగా గడచింది.

### ఢిల్లీ

మాస్టరుగారు 27వ తేదీ మధ్యాహ్నానికి ఢిల్లీ వచ్చారు. 28వ తేదీ ఉదయం జోనల్ ఆశ్రమంలో సత్సంగ్ నిర్వహించారు. వివిధ కేంద్రాలనుండి 2500 మంది అభ్యాసీలు సత్సంగ్‌లో పాల్గొన్నారు. సత్సంగ్ జరుగుతుండగా ఒక అభ్యాసీ సెల్‌ఫోన్ మ్రోగింది. సత్సంగ్ తర్వాత సెల్‌ఫోన్ మోగిన అభ్యాసీని స్టేజి దగ్గరకు రమ్మని, హాలులోని అభ్యాసీ లందరికి క్షమాపణ చెప్పమన్నారు. 29వ తేదీ ఉదయము సత్కోల్ వెళ్ళారు.



### మొరాదాబాద్

జనవరి 29వ తేదీ మాస్టరుగారు మొరాదాబాద్ చేరారు. కొన్ని వందలమంది అభ్యాసీలు మాస్టరుగారికి నమస్కరించడానికి, రోడ్డు కిరువైపులా బారులు తీరి నిలబడ్డారు. ఆ రాత్రి మాస్టరుగారు రుద్రాపూర్‌లో బసచేశారు. 20వ తేదీ ఉదయం అల్పాహారం తర్వాత సత్కోల్ వెళ్ళారు.

**సత్కోల్**లో మాస్టరుగారిని గానంతో ఆహ్వానించారు. ప్రయాణము ప్రయాసతో కూడుకున్నా, మాస్టరుగారు, అభ్యాసీలను మర్యాదగా పలకరిస్తూ, ముచ్చటగా మాట్లాడుతూ కాలం గడిపారు. జనవరి 31వ తేదీ తిథి ప్రకారము పూజ్య లాలాజీ మహరాజ్‌గారి జన్మదినము. "ఇది అతి పవిత్రమైన బసంత్" అని మాస్టరుగారన్నారు. ఒక అభ్యాసి, పర్వతప్రాంతాల్లో వాడే టోపీని మాస్టరుగారికి బహూకరించారు. వారు దానిని ఎంతో ఉత్సాహంతో ధరించారు, అప్పుడప్పుడూ సరిచేస్తూ చక్కగా పెట్టుకున్నారు.





ఫిబ్రవరి 1వ తేదీ మాస్టరుగారు **అల్మోరా** చేరారు. ఈ పట్టణము "వివేకానంద మెమోరియల్" కు ప్రఖ్యాతి చెందినది. మెమోరియల్ ప్రక్కగా వెళ్తున్నప్పుడు, మాస్టరుగారు ఇలా అన్నారు, "నేను సహజమార్గంలో చేరడానికి 6 సంవత్సరాల ముందుగా ఇక్కడ 1958లో ధ్యానం చేశాను. స్వామి వివేకానంద అడుగిడింది తప్పకుండా ఇక్కడే ననుకుంటాను."

ఒక అభ్యాసి ఇంట్లో మధ్యాహ్నం భోజనంచేసి, తనను చూడటానికి వచ్చిన అభ్యాసీలతో కొంతసేపు గడిపారు. ఒక విద్యార్థి, చదువా, ధ్యానమా ఏది ముఖ్యము, తెలుసుకోవాలనుకున్నాడు. విద్యార్థి చదువుమీదే దృష్టి నిలపాలన్నారు. తన భర్త చేత ధ్యానం చేయించేదెట్లా అని ఒక సోదరి అడిగారు. అతన్ని బలవంతం చెయ్యొద్దు. నీ సాధన ద్వారా నీవొక పరిపూర్ణవ్యక్తిగా మారితే, అప్పుడు నీ భర్త నిన్ననుకరించాలనుకుంటారు, అన్నారు.

ఇంగ్లీష్ క్యాలెండరు ప్రకారము ఫిబ్రవరి 2వ తేదీ పూజ్య లాలాజీ మహరాజ్ జన్మదినము. సత్సంగ్ అయిన వెంటనే ఒక అభ్యాసి పనిచెయ్యడం ప్రారంభించబోతే, మాస్టరుగారిలా అన్నారు "సత్సంగ్ అయిన వెంటనే పని ప్రారంభించవద్దు. మన స్థితిని గురించి కొంతసేపు ఆలోచించాలి." లాలాజీ మహరాజ్‌గారి జీవితాన్ని గురించిన డి.వి.డి.ని విడుదల చేశారు మరియు సహజమార్గ గురుపరంపరను ఆధారంగా ప్రదర్శించిన "స్కిట్" చూచి ఆనందించారు. విస్పర్స్ – రెండవ, మూడవ సంపుటాల ప్రచురణను గురించి ప్రకటిస్తూ ప్రసంగించారు.



ఫిబ్రవరి 3వ తేదీ మాస్టరుగారు సుందరమైన "నౌ కుచియా తాల్" చూశారు. ఒక ఇష్టాగోష్టిలో మాస్టరుగారిలా అన్నారు. "కోపంగా ఉండే వ్యక్తులను తప్పించుకోండి. మునులెప్పుడూ సంతోషంగా ఉండాలి. సరియైన వ్యక్తికి విధేయత కల్గిఉండడం, సరియైన సమయములో నమ్మకంగా ఉండడం, నిజాయితీ కల్గి ఉండడం, ఇవి ఆధ్యాత్మికాభివృద్ధికి దోహదపడతాయి."

ఫిబ్రవరి 5వ తేదీ మాస్టరుగారు, ఢిల్లీ మార్గములో నున్న **"హాపూర్"** ఆశ్రమానికి ప్రారంభోత్సవం చేశారు.



ఫిబ్రవరి 7వ తేదీ మాస్టరుగారు **"సోనేపత్"** ఆశ్రమానికి ప్రారంభోత్సవం చేశారు. వారెంతో ఆనందంగాను, ఉల్లాసంగాను కన్పించారు. సత్సంగ్ తర్వాత చేసిన ప్రసంగంలో వారిలా అన్నారు. "మౌనమే భగవంతుని భాష. ప్రేమకు భాషే లేదు. క్రమశిక్షణ లేకుండా ప్రేమ కాదు. ఆధ్యాత్మికత లేకుండా క్రమశిక్షణ లేదు." వారింకా ఇలా అన్నారు "ప్రేమకు రూపము గాని,మతము గాని లేదు. ఈ భేదాలను నిరాకరించడం ద్వారానే, విశ్వ సౌభ్రాతృత్వము మరియు ప్రేమను అందరి హృదయాల్లో వెలిగించవచ్చు." దీని తర్వాత సోదరులు గురుప్రీత్‌గారి భక్తి గీతాలాపనతో, వారి మధుర స్వరం హాలంతా వ్యాపించింది.

ఫిబ్రవరి 8వ తేదీ, మాస్టరుగారు **జైపూర్** వచ్చారు. మాస్టరుగారి దర్శనం కోసం అభ్యాసీలు బారులు తీరారు. వారి రాకతో కల్గిన సంతోషం వారి ముఖాలలో చూడవచ్చు. 10వ తేదీ ఉదయం, మాస్టరుగారి రాకకు ముందే సమావేశమైన 2300 మంది అభ్యాసీలకు సత్సంగ్ నిర్వహించారు. కొందరు అభ్యాసీలు, నామకరణం కోసం, వారి పిల్లలను తీసుకొచ్చారు. మాస్టరుగారు ఒకే ఒక షరతుపై నామకరణం చేస్తానన్నారు. అదేమంటే, తల్లిదండ్రులు, తాను పెట్టిన పేరుకు, ఇంటిపేరు గాని, కులం పేరు గాని తెలిపే పదాలు చేర్చకూడదు.

తన భర్త మిషన్‌లో లేడు అని చెప్పిన ఒక సోదరికి, మాస్టరుగారిలా అన్నారు. అతను తప్పక వస్తాడు. "వ్యతిరేక ఆలోచన వలన ఆలస్యమౌతోంది. ఆయన్ను, నీతో తీసుకురావాలి", అన్నారు.



11వ తేదీ ఉదయం, సత్సంగ్ తర్వాత "గమ్యము" అనే విషయముపై మహాభారత నాటకము ప్రదర్శింపబడినది. ఇష్టాగోష్టిలో మాస్టరుగారిలా చెప్పారు "పూర్వ నిర్ధారిత జీవితము అంటూ ఏదీ లేదు. ఏదైనా జరగవచ్చు కాని ఆ జరిగేది మన ఇచ్ఛపై ఆధారపడుతుంది."

12వ తేదీ మధ్యాహ్నం జైపూర్ నుండి మాస్టరుగారు **ఢిల్లీ**లోని జోనల్ ఆశ్రమానికి వచ్చారు. ఆ సాయంత్రం సత్సంగ్ నిర్వహించారు. అక్కడంతా పండుగ వాతావరణం నెలకొంది. మాస్టరుగారు కాటేజీలో మొదటిసారి ఆ రాత్రి బసచేశారు. మరునాడు ఉదయం సత్సంగ్ నిర్వహించి, మధ్యాహ్నానికి భోపాల్ వెళ్ళారు. **భోపాల్**లో 15వ తేదీ ధ్యానమందిరానికి ప్రారంభోత్సవం చేశారు. భోపాల్ నుండి 15 కి.మీ. దూరములో నున్న "అదంపూర్ ఛౌని" అనే గ్రామంలో ఈ ఆశ్రమమున్నది. సత్సంగ్ తర్వాత రెండు వివాహాలు జరిపారు. తర్వాత కారులో ఇండోర్ వెళ్ళారు.

1-6వ తేదీ **ఇండోర్** ఆశ్రమంలో ధ్యానమందిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సోదరులు అజయ్‌భట్టర్‌గారు మాట్లాడుతూ "మాస్టరుగారే మన ధ్యేయమని నిర్ణయించుకొని, అంతర్గతంగా వారిని చూచేందుకు, ఈ ఆశ్రమాన్ని ధ్యానం చేసేందుకు ఉపయోగించాలి" అని అన్నారు.

రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువమంది ఆధ్యాత్మికతను అంగీకరిస్తారని వారన్నారు. ఆశ్రమం నగరంలోనే ఉంది. 800 మంది అభ్యాసీలు కూర్చొనేందుకు వీలున్నది. 18వ తేదీ ఉదయం మాస్టరుగారు ముంబై వెళ్ళారు. అక్కడ ఒకరోజు గడిపి, 19వ తేదీ కోల్‌కతలో కొద్ది విశ్రాంతి తర్వాత, మిగతా స్థలాలకు వెళ్తారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
H.Q. న్యూస్
మార్చి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 2

## వ్యాసరచన పోటీ ఫలితాలు




2008 సంIIలో దేశవ్యాప్తంగా 75,000 మంది విద్యార్థులు పాల్గొన్న వ్యాసరచన పోటీ ఫలితాలు ప్రకటించబడినాయి. పోటీ ఆంగ్లములోను, హిందీలోను మరియు పలు ప్రాంతీయ భాషల్లోను నిర్వహించబడినవి. జూనియర్ విద్యార్థులకు "Truth is courage" అనే విషయాన్ని, సీనియర్ విద్యార్థులకు "Self respect and Self confidence can shape one's character" అనే విషయాన్ని ఇవ్వడం జరిగింది.


జూనియర్ విభాగంలో, ఆంగ్లములో విజేతలు : ఆకాంక్ష (పూనే), అమర్ (ఢిల్లీ), సుష్మ (హైదరాబాద్), అర్జున్ (వడాగర, కేరళ), డెబోర్ ప్రియ (రాంచి), దివ్య (ఘజీపూర్, యు.పి.), నైనా (మొహాలి), సనికా (నాసిక్) మరియు సిద్ధాంత్ (శక్తినగర్, యు.పి.)

సీనియర్ విభాగంలో విజేతలు : అనూరాధ (నైనిటాల్), నరేష్ (జైపూర్), సమీనా (ఇండోర్), అనూప్ (నమక్కాల్, T.N.), దివ్యమ (నోయిడా), ఇషికా (కుల్లు, H.P.), కీర్థన్ (చెన్నై), స్నేహాల్ (పూనే) మరియు వరుణ్ (జలంధర్)




## నూతన ప్రచురణలు

### "లాలాజీ జీవితము"-డి.వి.డి.లు మరియు పుస్తకం




పూజ్య లాలాజీ మహరాజ్‌గారి జన్మదిన సందర్భంగా "Life of Lalaji" అనే డి.వి.డి.ల సెట్ మీ ముందుంచడానికి సంతోషంగా ఉంది. లాలాజీ మహరాజ్‌గారి జీవిత చరిత్ర మరియు బోధనలతో ఉన్న ఈ సినిమా, చాలా సంవత్సరాల క్రితం పూనే కేంద్ర అభ్యాసీలచే నటించబడి, నిర్మించబడి వీడియో కేసెట్‌గా విడుదల చేయబడినది. ఎక్కువ మంది ఈ సినిమా కావాలని, నిరంతరంగా కోరడంతో, దీనిని అందమైన ప్యాకేజీలో డి.వి.డి. మరియు పుస్తకముగా తిరిగి విడుదల చేయబడినది. దీనిలో లాలాజీ మహరాజ్‌గారి కొన్ని అరుదైన ఫోటోలు గలవు.

### సహజమార్గ్ బ్రోచర్




ఆధ్యాత్మికాభిలాషులకు ఈ బ్రోచర్, సహజమార్గ పద్ధతిలో ధ్యానాన్ని గురించి తెల్పే ఒక అద్భుత పరిచయంగా పనికొస్తుంది. సహజమార్గములో చేరాలనిఆ కాంక్షించేవారందరికీ,ఈ ( పామాణిక, పరిచయాత్మక విషయాన్ని చదవమని సిఫారసు చేస్తున్నాము. దీనిలో సహజమార్గ సాధనకు అవసరమైన ముఖ్యాంశాలు, మరియు ప్రాంతీయంగా కలుసుకోవలసిన వారి వివరాలు ఉన్నవి. దీనిని సహజమార్గ వివరాలను తెల్పే, కేంద్రాలనుండి పొందవచ్చు.



## భారతదేశంలో, మిషన్ పనిచేసే విధానంపై పునర్విమర్శ

తమిళనాడులో "వరం పంట కోత" సందర్భంగా జరుపుకునే "పొంగల్" పండుగకు ఒక వారం ముందు, బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, చెన్నైలో అనేకరకాల కార్య క్రమాలు జరిగినవి.

200 మంది మిషన్ కార్య కర్తలు, వర్కింగ్ కమిటీ సభ్యులు, జోనల్-ఇన్-ఛార్జీలు, సెంటర్-ఇన్-ఛార్జీలు, దేశంలోని అన్ని ప్రాంతాలనుండి, 2009 జనవరి 10 నుండి 12 వరకు, మూడు రోజుల సమావేశములో వారి పనితీరును లోతుగా విమర్శించుటకు, సమావేశమైనారు.

మాస్టరుగారు జనవరి 10వ తేదీ జోనల్-ఇన్-ఛార్జీల నుద్దేశించి ప్రసంగించారు. రెండవరోజు వారు అందర్నీ ఉద్దేశించి మాట్లాడారు. రెండు ప్రసంగాల్లోను, మిషన్‌లో క్రమశిక్షణా ప్రమాణాలు తగ్గుతున్నాయని వాపోయారు. క్రమశిక్షణను, నిర్లక్ష్యం చేస్తే, మిషన్‌లో చీలికలు వస్తాయని చెప్పారు. 1966 సంIIలో బాబూజీ మహరాజ్ అభ్యాసీల మధ్య కుల, మత ఐక్యతను సాధించలేకపోయానని బాధపడుతూ చెప్పి 4 దశాబ్దాలు గడిచినా, ఇంకా కుల విభాగాలు సమసిపోలేదని బాధపడ్డారు.

మాస్టరుగారిని, దైవికంగా ప్రేమించడం చేతకాకపోయినా, మనకు సులభంగా లభించే మార్గములో అంటే వారికి సేవ చేస్తూ, వారి కృపను ఆకర్షించవచ్చు నన్నారు.

మాస్టరుగారు వారి ఇటీవలి ప్రసంగాల్లోను, వ్యాఖ్యల్లోను మనలో బాహ్య పరి వర్తన రాలేదని తరచుగా చెప్తున్నారు. మాస్టరుగారి నుండి ఇటువంటి వ్యాఖ్యలు వినడం ఎంతో బాధాకరమైనది.

సెంటర్-ఇన్-ఛార్జీలకు నిర్వహించిన వర్క్‌షాపుల్లో, కేంద్రాల నిర్వహణ, ఎక్కౌంట్లు, ప్రచురణలు, (సెక్యూరిటీ) రక్షణ, సభ్యత్వాల నిర్వహణ మున్నగు పలు అంశాలను గురించి సభ్యులకు తెల్పడమైనది. పాల్గొన్న సభ్యులు ఈ అంశాలను చర్చించి, వారి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఈ విధమైన చర్చలుండాలని ప్లాను వేశారు.




## ప్రత్యేక ప్రచురణ

'Whispers from the Brighter World – రెండవ ఆవిష్కరణ' ఇది ఏప్రిల్ 30, 2009న విడుదల చేయబడును.

తక్కువ వాలంటరీ డొనేషన్ చెల్లించి, దీని ప్రతిని పొందుటకు ప్రియతమ గురుదేవులు వీలు కల్పించారు. మీ మీ ప్రాంతీయ కేంద్రాల్లో, శ్రీ రామ చంద్ర మిషన్ ఆఫీసుల్లో దీని వివరాలు తెలుసుకోవచ్చు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమాలు
మార్చి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 2

# పూజ్య లాలాజీ మహరాజ్ జన్మదినోత్సవాలు



### అలువా, కేరళ

అలువా కేంద్రములో ఉదయము 9 గంటలకు, సాయంత్రము 5 గంటలకు సత్సంగాలతో పూర్తి రోజు కార్యక్రమము జరిగినది. పూజ్య లాలాజీ గారి జీవితము, వీడియో ప్రదర్శనలో, ఆది గురువుల తెల్పిన సహజమార్గ సిద్ధాంతములున్నవి. వీడియో "హిందీలో" ఉండటం చేత, అభ్యాసీలు తేలికగా అర్థం చేసుకునేందుకు వీలుగా, మలయాళంలోనికి తర్జుమా చేయబడినది. సభ్యులందరికి సంతృప్తికరంగా, తర్జుమా, అప్పుడప్పుడు విరామంలో చదువబడినది. దీనివల్ల అందరూ నిరంతర స్మరణలో ఉండటానికి వీలు కల్గింది. ఈ ఉత్సవం యొక్క ముఖ్యోద్దేశం కూడ అదే.

### గుల్బర్గా, కర్ణాటక

గుల్బర్గా జిల్లాలోని, వివిధ ప్రాంతాలనుండి సుమారు 280 అభ్యాసీలు, 70 మంది చిన్నారులు ఒకరోజు కార్యక్రమములో పాల్గొన్నారు. అభ్యాసీలు ఒకరోజు ముందే అక్కడికి చేరుకున్నారు. వారికి భోజనము, వసతి సదుపాయములు చేయబడినవి. ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 9 గంటలకు సత్సంగ్ జరిగినది. అల్పాహారము తర్వాత లాలాజీ మహరాజ్ జీవితము, వీడియో ప్రదర్శింపబడినది. మధ్యాహ్న భోజనము తర్వాత పిల్లలచే పాటలు, పద్యాలు మరియు అభ్యాసీలచే భక్తి గీతాలు ఆలపించబడినవి. సాయంత్రం సత్సంగ్ 5 గంటలకు జరిగినది. ఆ రోజంతా వాతావరణములో ప్రత్యేక కృప, అందరిచేత అనుభూతి చెందబడినది. కార్యక్రమము నిరాడంబరంగా, ప్రేమతో, అభ్యాసీలందరి మన్ననతో నిర్వహించబడినది.

### వి.జి.టి. ఆంధ్రప్రదేశ్

గుంటూరు జిల్లా, ఖాజీపేట వద్ద గల నూతన ప్రాంతీయ ఆశ్రమం (50 ఎకరాలు) వద్ద ఉత్సవాలు నిర్వహించబడినవి. 1000 మందికి పైగా, అభ్యాసీలు, పిల్లలు చుట్టుప్రక్కల కేంద్రాలనుండి హాజరయ్యారు.

ఉదయపు సత్సంగ్ తర్వాత లాలాజీ మహరాజ్ గారి జీవితము, బోధనల గురించి చదువబడినది. పిల్లల కొరకు, డ్రాయింగ్, పద్యాలు చదవడం, చిన్న నాటికలు, సహజమార్గ సారాన్ని తెలియజేసే విధంగా నిర్వహించబడినవి. పిల్లలు పాల్గొన్న విధం చూస్తే, రెండో తరానికి కూడ సహజమార్గ ప్రభావము, ఆధ్యాత్మిక ప్రగతికి సహకరిస్తుందనిపిస్తుంది.

జాయింట్ సెక్రటరీ, సోదరులు ఎ.పి. దురైగారు కార్యక్రమములో పాల్గొని, అభ్యాసీలను ఉత్సాహపరిచారు. వారు సాయంత్రం సత్సంగ్ నిర్వహించి, ఆ తర్వాత ప్రిసెప్టర్ల సమావేశాన్ని నిర్వహించారు.

### కటక్ - ఒరిస్సా

రెండు రోజుల ఉత్సవం నిర్వహించబడినది. ఒరిస్సా జోన్‌లోని అన్ని కేంద్రాలనుండి సుమారు 160 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ సత్సంగ్ తర్వాత, మాస్టరుగారి ప్రసంగాల్లోని ముఖ్య విషయాలైన మిషన్ అభివృద్ధి, ప్రపంచ వ్యాప్తంగా నున్న ఆర్థిక మాంద్య ఫలితము, మిషన్ కార్యక్రమాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తే, ఎక్కువమంది అభ్యాసీలు పాల్గొనేందుకు వీలౌతుంది, మున్నగు అంశాలు చర్చించబడినవి.

ఫిబ్రవరి 2వ తేదీ సత్సంగ్ తర్వాత, సహజమార్గ సాధనలో అంతర్భాగంగా లాలాజీ మహరాజ్ నొక్కి చెప్పిన సిద్ధాంతాలపై ప్రసంగము జరిగినది. స్వయం క్రమశిక్షణ ఇతరుల నుండి ఏమీ ఆశించకుండా సేవచేయడం, మనలో మార్పు వచ్చే విధంగా, మాస్టరుగారికి సహాయం చేయడానికి మనము తయారవ్వడం మున్నగు విషయాలు చర్చించబడినవి.

తర్వాతి సమావేశములో, మాస్టరుగారిపై విశ్వాసాన్ని ఎలా పెంచుకోవాలి, ఆత్మ విమర్శలపై అభ్యాసీలు తమ వ్యక్తిగత అనుభవాలు తెల్పారు. సాయంత్రం పిల్లలు, యువ అభ్యాసీలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఆ ఆవరణలో వ్యాపించియున్న దివ్య కృపను అందరూ అనుభవించి, లాభం పొందారు.

### ముంబై - మహారాష్ట్ర

ముంబై కేంద్రము నుండి ఎక్కువమంది అభ్యాసీలు, ఉత్సాహంగా ఉత్సవంలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం సత్సంగ్‌తో ఉత్సవము ప్రారంభమైనది. సత్సంగ్ తర్వాత భజన్లు, లాలాజీ మహరాజ్‌గారి జీవితము గురించి చదవడము, లాలాజీ బోధనల నుండి, "అభ్యాసీల కర్తవ్యము" అను అంశముపై ప్రసంగము జరిగినది. మధ్యాహ్నము Sufi Saints of Middle East – "మధ్య ప్రాచ్యములో సూఫీ సెయింట్స్" అనే లఘు నాటిక ప్రదర్శింపబడినది. ఇది అందరి ఆలోచనలను కదిలించింది.

ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం ధ్యానము తర్వాత, సోదరిలచే భజనలు, పిల్లలచే లఘునాటిక ప్రదర్శింపబడినవి. మధ్యాహ్నము లాలాజీ మహరాజ్‌గారి జీవితము, సినిమా ప్రదర్శింపబడినది. వారి బోధనలలోని సారాంశాన్ని అందరూ గ్రహించారు. రెండు రోజుల ఉత్సవము, సాయంత్రం సత్సంగ్‌తో ముగిసింది. అభ్యాసీలందరూ దివ్యత్వంతో నింపబడి, తిరిగి వెళ్ళారు.

### అహమద్‌నగర్ - మహారాష్ట్ర

ఈ పవిత్రమైన రోజు, మహారాష్ట్రలోని అనేక కేంద్రాలనుండి సుమారు 216 మంది అభ్యాసీలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఉదయపు సత్సంగ్ తర్వాత, భజనలు, పిల్లలచే లఘునాటికలు, చర్చలు, ప్రసంగాలు లాలాజీ మహరాజ్ గారి స్మృతితో నిర్వహించబడినవి. అదే సమయములో, ఆధ్యాత్మికాభిలాషులకు "ఓపెన్ హౌస్" కార్యక్రమము నిర్వహించబడినది. దీనిలో అహమద్‌నగర్ మరియు పరిసర ప్రాంతాలవారు పాల్గొన్నారు. శివరాల్ నుండి సో॥ ఆర్.డి. కుల్‌కర్ణి మరియు సతారా నుండి సో॥ కాలే దీనిని నిర్వహించారు.

ఈ ఉత్సవ ఫలితాన్ని సోదరులు సుభాష్ వైద్యగారు, సరిగ్గా ఈ క్రింది మాటలతో వర్ణించారు. "మన పూజ్య గురుదేవులనుండి దేన్నైతే పొందామో, దానిని హృదయపూర్వకంగా అందరికీ పంచాలి. అప్పుడే మాస్టరుగారి కృప, ఎప్పటికీ మనపై ఉంటుంది."





### ధ్యాన మందిర ప్రారంభోత్సవము - వల్సాద్, గుజరాత్

పూజ్య లాలాజీ మహరాజ్‌గారి జన్మదిన వార్షికోత్సవ సందర్భంగా సో॥ సి. రాజగోపాలన్, వల్సాద్‌లో ధ్యానమందిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటినుండి ఆశ్రమంలో ఆదివారం సత్సంగ్‌లు ప్రారంభమౌతాయి. దక్షిణ గుజరాత్‌లోని విభిన్న కేంద్రాలనుండి సుమారు 300 అభ్యాసీలు, ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. లాలాజీ మహరాజ్‌గారి వీడియో ప్రదర్శన, అభ్యాసీ సోదరుల ప్రసంగాలు మరియు ప్రిఫెక్ట్ మీటింగు జరిగాయి.

1.5 ఎకరాల స్థలములో విస్తరించియున్న ఈ ఆశ్రమము, వల్సాద్ - ధరంపూర్ రాష్ట్ర రహదారి ప్రక్కన, ముంబై-ఢిల్లీ వెళ్ళే 8వ నెంబరు జాతీయ రహదారికి 4 కిలోమీటర్ల దూరంలోను ఉన్నది. ధ్యానమందిరంలో 250 మంది అభ్యాసీలకు స్థలమున్నది. ఆశ్రమంలో, చిన్న పిల్లల కేంద్రము, టాయ్‌లెట్లు, నిల్వ మరియు రక్షణ క్యాబిన్లు ఉన్నవి. వల్సాద్‌లో ప్రారంభోత్సవం కాకముందు, పొరుగు కేంద్రాలైన సూరత్, నవ్‌సారి మరియు వాపిలలో సత్సంగాలు జరిగేవి. సత్సంగ్ తర్వాత, ప్రసంగాలు, ప్రశ్నలు- సమాధానాల సమావేశాలు ఉండేవి.

### ప్రిఫెక్టు శిక్షణా కార్యక్రమము (PTP - మొదటి బ్యాచ్)

మలంపురూా రిట్రీట్ కేంద్రమునందు, దక్షిణ తమిళనాడు, 2బి జోన్‌ల ప్రిఫెక్టులకు మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. 46 మంది ప్రిఫెక్టులు దీనిలో పాల్గొన్నారు.

దీనిలో చేపట్టిన విషయాలు - ఆధ్యాత్మిక శిక్షకునికి కావలసిన ముఖ్యాంశాలు, ప్రిఫెక్టుల పని, ఒకటిగా కలసి పనిచేయడం మరియు ఐకమత్యము. ఈ విషయాలను బహు జాగ్రత్తతో తయారుచేసి, ప్రేమ, అభిమానములతో వెల్లడించారు. పాల్గొన్న వారిలో శ్రద్ధ, నిజాయితీలు ఉండుట వలన కార్యక్రమము చాల ప్రయోజనకరంగా ఉన్నది.

మలంపురూా రిట్రీట్ కేంద్రములోని సౌకర్యాలు, అన్నిరకాలుగా ఒక ప్రత్యేకతను కల్గి ఉన్నాయి. అవి ఇటువంటి కార్యక్రమముల కోసమే తయారుచేయబడ్డాయి.

శిక్షణా కార్యక్రమము సుమారు పది గంటల సేపు జరిగినది. మధ్యాహ్న భోజనానికి, టీకి తగిన వ్యవధి ఇవ్వబడినది.

అందరూ మాస్టరుగారి యెడల హృదయపూర్వకమైన కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉన్నారు. ఈ రెండు రోజుల్లో జరిగిన అన్ని కార్యక్రమాల్లో వారి ప్రేమ, అనుజ్ఞ, ఉనికి ఉండటం వల్లనే సాధ్యపడింది.

### కేరళ ప్రిఫెక్ట్ సెమినార్ - అలువా

కేరళలోని అందరు ప్రిసెప్టర్లకు, అలువాలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 1, 2009 వరకు సెమినార్ నిర్వహించబడినది. జోనల్-ఇన్-ఛార్జిగా నున్న సో॥ కె.యు. మోహన్ అధ్యక్షతన ఈ సెమినార్ జరిగింది. చెన్నైలో ZICs మరియు CICs లకు నిర్వహించిన సమావేశములోని ముఖ్య విషయాలను చర్చించడమే దీని ప్రధానోద్దేశ్యము. చెన్నైలో జరిపిన విధంగానే ఈ సదస్సు కూడ నిర్వహించబడినది. CIC ల బాధ్యతలు, మంచి నడవడికను కల్గి ఉండటం, ఆశ్రమాలు, వివాహాలు, పుస్తక విక్రమాలు, ప్రచురణలు, రక్షణ, అక్కౌంట్లు చూడటం మున్నగు అంశాలను ఒక్కొక్కరు 11 విషయాలు చొప్పున ముగ్గురు కార్యనిర్వాహకులు ప్రసంగించారు. కార్యకర్తల విధి నిర్వహణా జ్ఞానాన్ని పెంచే విధంగా ఈ సెమినార్ సమర్థవంతంగా నున్నది, పనిచేసే విధానాన్ని సూచించింది.

### ఉత్తర కర్ణాటక - ప్రిఫెక్ట్ సెమినార్



ఉత్తర కర్ణాటక జోన్‌లోని ప్రిఫెక్టులకు, డిసెంబరు 25, 2008 న గుల్బర్గా ఆశ్రమంలో సెమినార్ నిర్వహించబడినది. 30 మంది ప్రిఫెక్ట్‌లు దీనికి హాజరయ్యారు. ఈ కార్యక్రమములో ZIC గా నున్న సో॥ రాజు కషంపూర్‌కర్ గారి ప్రసంగమున్నది. ఇతర కార్యక్రమాలైన, పనిని గూర్చి ఆలోచన, సమూహ చర్చలు, ప్రశ్నోత్తరాల సమావేశము, జరిగినవి. వీటితోపాటు, కేంద్రములో జరుపవలసిన కార్యక్రమాలు, ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు, అభ్యాసీల శిక్షణా కార్యక్రమాలు, పూర్తి రోజు కార్యక్రమాలు, వ్యక్తిగత సిట్టింగుల ఛార్టు, పరిసర కేంద్రాల కొరకు, నివేదిక సమర్పణ మున్నగునవి ఉన్నవి. ఆ సాయంత్రం ప్రిఫెక్టులు చేయవలసిన పనిని గురించి మాస్టరుగారి ఆడియో సి.డి. విన్పించిన తర్వాత సత్సంగ్ జరుపబడినది. ఈ ప్రోగ్రామ్ ఎంతో ప్రయోజనకరంగా ఉందని, ప్రతి ఆరుమాసాల కొకసారి ఇటువంటి సెమినార్లు నిర్వహించాలని ప్రిఫెక్టులందరూ అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.



**"భగవంతునికి, వ్యక్తికి మధ్యలోనున్న అడ్డంకి ఒకే ఒకటి - E.G.O., అహం. అహాన్ని తీసివేస్తే, పారవేస్తే, శరణాగతి పొందితే, దాని స్థానంలో G.O.D. ఉంటుంది." - చారీజీ**

### అభ్యాసీ శిక్షణా కార్యక్రమము - నడవడిక



జనవరి 4వ తేదీ, అస్సామ్‌లోని డిగ్బోయె కేంద్రమువారు, ఒక పూర్తి రోజు అభ్యాసి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అస్సామ్ మరియు అరుణాచల్ రాష్ట్రాలకు చెందిన తిన్‌సుకియా, తేజ్‌పూర్, జోర్హాత్, సిబ్‌సాగర్, దులియాజాన్, నహర్‌కటియా, దిబ్రూగర్, దూమ్‌దూమా మున్నగు కేంద్రాల నుండి సుమారు 200 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలి మాస్టరుగారి ప్రసంగాలలో సూచించిన విధంగా, అభ్యాసీల నడవడికకు మిక్కిలి ప్రాధాన్యత ఇవ్వబడినది. గౌహతికి చెందిన సో॥ అశోక్ సేన్ గుప్తా గారు లాలాజీగారి మాటలను వారి ఉపన్యాసములో తెల్పారు.

“ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా ఎంత ఉన్నతస్థాయి కెదిగినా, నైతికత లేకపోతే, ఆధ్యాత్మిక శ్వాస కూడ ఆయనను తాకనట్లే.” “ఆధ్యాత్మిక ప్రగతికి మాస్టరు గారిదే బాధ్యత. కాని మన వైఖరి, ప్రవర్తన మార్చుకోవడం మనవంతు”, అనే విషయాన్ని కూడ తెల్పారు.

నీలో మార్పు కలిగిందా లేదా అని, “నీకు నీవే నిజాయితీగా” తెలుసుకోవాలి అన్న బాబూజీగారి మాటలకు అధికప్రాధాన్యమిచ్చారు. దీని తర్వాత యువత నుండి ప్రశ్నోత్తరాల సమావేశము జరుపబడినది. అయితే ప్రేక్షకులందరూ దీనితో ఉత్తేజితులయ్యారు, తమ కోసమే చెయ్యాలనే దృఢ నిశ్చయాని కొచ్చారు.

### భద్రావతి - కర్ణాటక

స్వాతంత్ర్యానికి ముందే, 1922లో యం. విశ్వేశ్వరయ్య స్థాపించిన మొట్టమొదటి ఉక్కు కర్మాగారమున్న పట్టణము భద్రావతి. ఈ సంవత్సరము ఫిబ్రవరి 2వ తేదీ మొదటిసారిగా మిషన్ ఉత్సవాన్ని చూచినది. ఆగస్టు 2008లో ముగ్గురు అభ్యాసీలతో ప్రారంభమైన ఈ కేంద్రము, మాస్టరుగారి ఆశీస్సులతోను, ప్రాంతీయ అభ్యాసీల ఉత్సాహముతోను, వలంటీర్లు, షిమోగా, తిప్తూర్, బెంగళూర్ల నుండి ప్రిఫెక్టుల నిరంతర రాకతోను, అభ్యాసీల సంఖ్య 30కి పెరిగినది.

సోదరి నాగమణి ఇంట్లో ఉత్సవము జరిగినది. మిగిలిన ప్రాంతీయ అభ్యాసీలు భోజన ఏర్పాట్లు చేశారు. బెంగుళూరు నుండి వచ్చిన సోదరి రూప మరియు సోదరుడు ప్రమోద్ పూర్తి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. లాలాజీగారి వీడియో ప్రదర్శన, సాధన గురించిన చర్చ, మాస్టర్లు చెప్పిన కొటేషన్ల ప్రదర్శన మున్నగు విషయాలతో అభ్యాసీలు రోజంతా ఆకర్షింపబడ్డారు.

ఈ క్రొత్త కేంద్రములో ఉత్సవము జరపాలని అభ్యాసీలు చూపిన ఆత్రుత, వలంటీర్ల ఉత్సాహము చూడటానికెంతో ఆనందంగా ఉంది.

### యువత సదస్సు - భవిష్యత్తుకు తయారవుతూ



జనవరి 24 నుండి 26 వరకూ 3 రోజుల సదస్సు, యువతకోసం, “భవిష్యత్తుకు తయారౌతూ” అనే అంశంపై బెంగుళూరులో నిర్వహించ బడినది. 18 నుండి 35 సంవత్సరాల లోపల వయస్సున్న అభ్యాసీలు 25 మంది దీనిలోపాల్గొన్నారు. ప్రతిరోజు సత్సంగ్‌తో ప్రారంభమయ్యేది. రోజులో ఎన్నుకోబడిన అంశాలపై ప్రసంగాలు, చర్చలు ఉండేవి. సాయంత్రం స్వచ్ఛంద సేవ ఉండేది. మొదటిరోజున, నడవడికలో అభివృద్ధిని గురించి, కలిసి సమూహంగా పనిచేయడం, సోదరభావము, సహజమార్గ ముఖ్యాంశా లపై కేంద్రీకరించారు. ఆ సందేశాన్ని, అభ్యాసీలందరూ అందర్గతంగా అనుభవించారు.

రెండవరోజు, మిషన్‌లో జరిగే విభిన్న కార్యక్రమాల గురించి తెల్పడమైనది. తర్వాత అభ్యాసీలు వారు ఎన్నుకున్న పనిని, స్వచ్ఛందంగా చేయడానికి ప్రారంభించారు.

మూడవరోజు అభ్యాసీలు తమ అనుభవాలను పంచుకుంటూ కన్పించారు. తమ జీవితాల్లో మాస్టరుగారి ప్రభావము ఉన్నట్లు, ప్రతి ఒక్కరూ అనుభూతి చెందారు. ఈ సెమినార్‌లో ప్రొద్దుపోయాక, అభ్యాసీలు లఘునాటికలు, సమూహంగా ఆడే ఆటలు, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కల్గిన సినిమాలు మున్నగునవి ఏర్పాటుచేసేవారు. యువతను ఆకట్టుకునే పద్ధతి తెలిసింది. వారు ఉత్సాహంతో నిండి, మిషన్ పని చెయ్యడానికి అభిలషించేవారు. తద్వారా వారిలోని శక్తులను సరియైన మార్గంలో మళ్ళించడానికి సహాయపడేది.

### చంద్రాపూర్‌లో అభ్యాసీ శిక్షణా కార్యక్రమము

2008, డిసెంబరు 25వ తేదీ మహారాష్ట్రలోని, చంద్రాపూర్ కేంద్రమునందు అభ్యాసీ, శిక్షణా కార్యక్రమము, హిందీలో ఏర్పాటు చేయబడినది. చంద్రాపూర్ అభ్యాసీలు తమ సాధనను మెరుగుపరచి, ఆసక్తితో సాధన చేయడానికి ఇది సహాయపడుతుంది. దీని ఉద్దేశము సహజమార్గ సాధనను, తత్వాన్ని తెలియజేయడమే. ఉదయము సత్సంగ్ తర్వాత “ఈశ్వర్ సే సంబంధ్ జోడో” అనే మాస్టరుగారి హిందీ వీడియో సి.డి.ని ప్రదర్శించారు. ఈ క్రింది అంశాలపై ప్రసంగించారు. మానవ జీవితలక్ష్యము మరియు గురువుగారి పాత్ర, ప్రార్థన, ధ్యానము, నిర్మలీకరణ మరియు డైరీ వ్రాయవలసిన ప్రాముఖ్యత. మధ్యాహ్న సమావేశములో కొందరు వక్తలు సహజమార్గ సాధనలోని వివిధ అంశాలపై ప్రసంగించారు.

ఆ తర్వాత, అభ్యాసీలలో సాధనపైగల ఆసక్తిని, సరియైన పద్ధతిలో ఉన్నారా, లేదా తెలుసుకునేందుకు, వారికి ఒక ప్రశ్నావళి ఇవ్వబడింది. సాయంత్రం సత్సంగ్‌తో కార్యక్రమాలు ముగిసినవి.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమాలు
మార్చి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 2





### ఔరంగాబాద్‌లో పిల్లల వర్క్‌షాప్

2009, జనవరి 18వ తేదీ, ఔరంగాబాద్‌లో పిల్లలకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించబడినది. 5-12 సం॥ మధ్యనున్న 22 మంది పిల్లలు, హాస్యంతోను, జ్ఞానంతోను నిండిన జీవితాన్ని జీవించడానికి అక్కడ చేరారు. ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైనది. తర్వాత డ్రాయింగ్ పోటీలు జరిగాయి. ఒక ప్రత్యేకమైన ఇష్టాగోష్టి సమావేశములో పిల్లలు ప్రకృతిలోని మూలకాలను, వాటి సుగుణాలను చక్కగా గుర్తించి చెప్పారు. పిల్లలందరూ కలిసి మెలిసి ఉండటాన్ని చూస్తే ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. పిల్లలకు ఆశ, పట్టుదల మరియు కృతజ్ఞతల గురించిన కథలు చెప్పబడినవి.

### VBSE అధ్యాపకుల అభివృద్ధి మరియు సౌలభ్యత కార్యక్రమం - రాంచి

2009, జనవరి 3-4 తేదీలలో, రెండు రోజుల రాష్ట్రస్థాయి కార్యక్రమము రాంచిలో నిర్వహించబడినది. దీని ముఖ్యోద్దేశ్యము, జార్ఖండ్ రాష్ట్రంలో VBSE కార్యక్రమాలను ఉధృతం చేయుట. సుమారు 59మంది డెలిగేట్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోల్‌కత నుండి వచ్చిన అధ్యాపకులు సోదరులు అరూన్‌దావే, సోదరి లీనాదావే దీనిని నిర్వహించారు. వీరితో పాటు ZIC డా॥ జి.యమ్. భాట్‌నగర్, సో॥ అరుణ్ కుమార్‌లాల్ మరియు సో॥ మనోజ్ తిరవారి ఉన్నారు. ఇంతవరకూ VBSE కార్యక్రమాలను చేపట్టని కేంద్రాలలో, ఏ విధంగా VBSE, వారికి ఉపయోగపడేటట్లు చేయవచ్చో అనే అంశాన్ని అధ్యాపకులు విశదీకరించారు.

ఎక్కడ అవకాశము లభిస్తే అక్కడ, విలువలను గూర్చి తెలియజెప్పడమే దీని ముఖ్యోద్దేశమని చెప్పారు. VBSE కరిక్యులమ్ పాఠశాలలకు సంబంధించినదైతే కూడ, దాని సంబంధిత కార్యక్రమాలే దానిలోని ముఖ్య విషయాలు. అందుచేత దానిని పాఠశాలలకే పరిమితము చేయరాదు. అభ్యాసి జీవితములోని అన్ని రంగాలకు విస్తారంగా దీనిని ఉపయోగించాలి. VBSE కార్యక్రమానికి నిజమైన (ముఖ్యమైన) వాహకాలు ఉపాధ్యాయులే గనుక, వారిని ముఖ్యంగా చలింపచేయాలి అని సో॥ దావే వారి అభిప్రాయాన్ని తెల్పారు. చివరకు అందర్నీ ఆధ్యాత్మికతవైపు త్రిప్పాలని నొక్కి చెప్పారు. సోదరి లీనా బహిరంగ సభల్లో మాట్లాడేందుకు, కొన్ని చిట్కాలు, సలహాలు ఇచ్చారు. సో॥ మనోజ్ వ్యక్తిత్వ వికాసము మరియు సమతుల్య జీవనము గురించి మాట్లాడారు. పాల్గొన్నవారు తమకు నచ్చిన విషయముపై మాట్లాడారు. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు వారికి కొంత సమాచారము ఇవ్వబడినది.

ఈ కేంద్రముయొక్క భవిష్యత్ కార్యక్రమాలను గూర్చి చర్చించినప్పుడు, కథలను చెప్పడం ద్వారాను, ప్రయోగాలను సరిక్రొత్త మార్పులతో చూపడం ద్వారాను ఈ పరిచయము మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. రెండు సి.డి.లు ఉన్న ఉపాధ్యాయ శిక్షణా కిట్ (kit) ప్రతి కేంద్రానికి ఇవ్వబడినది.



### ఒత్తిడి నిర్వహణ మరియు సమతుల్యాభివృద్ధి

ఇండోర్ విశ్వవిద్యాలయానికి చెందిన గురు దత్తాత్రేయ సాంకేతిక విద్యాసంస్థ యందు, ఇండోర్‌కు 200 కి.మీ. దూరములో నున్న రాజ్‌గర్ కేంద్రమునందు మరియు మధ్యప్రదేశ్‌లోని అనేక కేంద్రాలలోను ఓపెన్‌హౌస్ సమావేశాలు నిర్వహించబడినవి. ఈ సమావేశాలలోని ముఖ్యాంశము "ఒత్తిడి నిర్వహణ మరియు సమతుల్యాభివృద్ధి". మనము ఒత్తిడికి గురియైనప్పుడు అది సరిదిద్దు కోవాలని ప్రకృతి ఇచ్చే సూచనగా గుర్తిస్తే, ఆధ్యాత్మిక సాధన యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది. ముందుగానే ఏర్పరచుకొన్న భావాలు, పక్షపాతాలు, మనము సరియైన నిర్ణయం తీసుకోకుండా ఆటంకపరుస్తున్నాయి. ఆధ్యాత్మికత అంతర్గత మరియు బాహ్య అవసరాలకు మధ్య సమతుల్యతను ఏర్పరుస్తుంది.

ప్రేక్షకులకు సహజమార్గాన్ని గురించి పరిచయము చేయబడినది. GDIT వద్ద 200 మంది విద్యార్థులు, 30 మంది అధ్యాపకులు కార్యక్రమములో పాల్గొన్నారు. రాజ్‌గర్ వద్ద పరిసర కేంద్రాలైన ఖిల్చిపూర్, కురాబార్ మరియు బయోరాలతో కలసి, అభ్యాసీలు సమావేశాలను ఏర్పాటు చేశారు. సుమారు 125 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో 35 మంది సాధన ప్రారంభించారు. మొరేనాలో జరిగిన ఓపెన్‌హౌస్ కార్యక్రమానికి 83 మంది హాజరు కాగా, వారిలో 33మంది సాధన ప్రారంభించడానికి అంగీకరించారు.

### సోలాపూర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సహజమార్గ పరిచయము

మహారాష్ట్రలోని సోలాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని, అభ్యాసి విద్యార్థులు, సహజమార్గాన్ని, B.I.G. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు జనవరి 19, 20 తేదీలలో పరిచయము చేశారు. ప్రతి సమావేశానికి సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. మన సహజమార్గ యువవక్తలు ధ్యానము యొక్క ఆవశ్యకత, ఉపయోగాన్ని, ముఖ్యంగా సహజమార్గ ధ్యానపద్ధతిని, ఫలవంతంగా విద్యార్థులకు విశదీకరించారు. ప్రేక్షక విద్యార్థుల్లో పూర్తి అంగీకారము కన్పించింది. ఎందుకంటే వారి సమ వయస్కులైన వారే, స్వానుభవంతోను, పూర్తి నమ్మకంతోను చెప్పారు కాబట్టి. ప్రసంగాల తర్వాత, ప్రశ్నోత్తర సమావేశాలు జరిగాయి. ఫలితంగా 126 మంది విద్యార్థులు సాధన ప్రారంభించుటకు ఉత్సాహాన్ని చూపారు. విద్యార్థులకు ప్రాథమిక పరిచయ సాహిత్యము ఇవ్వబడినది. మరికొంత ఉత్సాహము ప్రదర్శించిన వారికి, కళాశాల యాజమాన్యము సహకారంతో, హాస్టలు క్యాంపస్ నందు, సిట్టింగులు ఏర్పాటుచేయబడినవి. వీరు ప్రదర్శించిన అమితోత్సాహముతో, సోలాపూర్‌లోని మరొక ఇంజనీరింగ్ కళాశాల, B.M. సాంకేతిక విద్యాసంస్థకు వెళ్ళడం జరిగింది, వారు కూడ అంగీకరించారు. "పనికి ప్రతిఫలం, మరింత పని" అని వలంటీర్లు నమ్మి, ప్రియతమ గురుదేవులకు కృతజ్ఞత వెల్లడించారు.

## అభ్యాసీలతో కలవడం



చెన్నైలో నమోదైన అభ్యాసీల సంఖ్య 8500 కాగా, మణపాక్కంలో ఆదివారం జరిగే సత్సంగ్‌కు 2500 హాజరౌతున్నారు. చెన్నైలోని క్రోంపేట ఉపకేంద్రములో డిసెంబరు 28వ తేదీన ఒక కార్యక్రమము జరుపబడినది. సుమారు 120 మంది అభ్యాసీలు హాజరయ్యారు. నమోదైన అభ్యాసీలందరినీ పిలిచేముందు చేసిన ప్రయత్న ఫలితమిది. రెండు చిన్న ప్రసంగాలు జరిగాయి. మొదటి ప్రసంగములో అక్కడి ప్రిఫెక్టు సాధన గురించి తెల్పారు. రెండవ ప్రసంగములో ఒక అభ్యాసి సోదరి సహజమార్గ సాధనవల్ల తానెంత లబ్ధి పొందినది తెల్పినది. దీని తర్వాత ప్రశ్నోత్తరాల సమయములో, అనుమానాలు నివృత్తి అయినాయి, సాధన చెయ్యాల్సిన విషయంలో స్పష్టత, సాధననుండి లాభము పొందాలంటే, సాధన క్రమం తప్పకుండా చెయ్యాలి అని తెల్సింది. సత్సంగ్‌తో ఈ రెండు గంటల కార్యక్రమము ముగిసింది.

"After Sales Service" అనే వైఖరిని, మాస్టరుగారు మళ్ళీ మళ్ళీ నొక్కి వక్కాణిస్తూనే ఉన్నారు. అంతర్గత అవసరంతోనే ప్రతి అభ్యాసి సాధన ప్రారంభిస్తాడు. అభ్యాసీల వద్దకు వెళ్ళి, వారు సాధన సక్రమంగా చేసేటట్లు సహాయపడటమే దీని ముఖ్యోద్దేశము. ఈ సంఘటన ఆ ఉద్దేశాన్ని నెరవేర్చింది.

## వ్యక్తిగత నడవడిక ఆధ్యాత్మిక జీవితానికి పునాది

2008, డిసెంబరు 13-14 తేదీలలో, బాబూజీ మెమోరియల్ ఆశ్రమ్, న్యూ పన్వేల్ నందు, సోదరులు అజయ్ భట్టర్‌గారి భావన ప్రకారము, ఈ విషయముపై, 30-50 మధ్య వయస్కులకు, రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది.

2008, అక్టోబరులో పూనేలో యువతకోసం ఏర్పాటుచేసిన సభ జయప్రదం కావటంతో, ప్రేరేపించబడిన అభ్యాసీలు అదే విధమైన కార్యక్రమాన్ని పెద్దవారికి, పన్వేల్‌లో నిర్వహించాలని అనుకున్నారు. కార్యక్రమములో, ఉపన్యాసాలు, లఘునాటికలు, క్విజ్ ప్రోగ్రాములు, ఆటలు, ప్రదర్శనలు ఉన్నవి. ఈ క్రింది అంశాలు ముఖ్యముగా తీసుకొనబడినవి : ఆయనవైపే చూడు, నడవడిక జీవితాన్ని రక్షిస్తుంది, సోదర భావము, నీలో సహజ మార్గాన్ని (చూపించు) వ్యక్తీకరించు మరియు అర్హత పొందేందుకు సేవ చెయ్యి. పూనే మరియు నాసిక్ పరిసర కేంద్రాల అభ్యాసీలు, ఈ కార్యక్రమములో భాగస్వాములు.

ఆత్మవిమర్శ చేసుకోవడానికి, డైరీ వ్రాయడానికి తగినంత సమయాన్ని కేటాయిస్తూ, కార్యక్రమాలు ఒకదాని తర్వాత మరొకటి వెనువెంటనే ప్రదర్శింపబడ్డాయి. సోదరులు అజయ్ భట్టర్‌ను సంప్రదించి, అన్ని విషయాలలో, తుది నిర్ణయము తీసుకొనబడినది. ఒక విషయము, మరొక విషయానికి దారి తీసేట్లుగా వుండటంతో అభ్యాసీలు ఆకర్షింపబడి, రెండు రోజుల వ్యవధి, చాలా తక్కువ అన్పించింది. ఇటువంటి కార్యక్రమాలు తరచుగా ఉండాలనే సలహాతో, ఈ కార్యక్రమము ముగిసింది.

## ఉత్తరాంధ్ర - బొగ్గు దొరికే ప్రాంతంలో - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర ప్రాంతం, బొగ్గు దొరికే భాగంగా ప్రసిద్ధి. 50 కిలోమీటర్ల పరిధిలో మిషన్ కేంద్రాలు అనేకం ఉన్నవి. ఈ ఆశ్రమాల నిర్మాణం, బొగ్గు గనుల యాజమాన్యంలో చాలామంది, అభ్యాసీలు కావడంతో, వారి సహాయంతో జరిగింది. ఈ అన్ని ఆశ్రమాలకు కేంద్రమైన జైపూర్ నందు 10.5 ఎకరాల ఆశ్రమ స్థలమున్నది. దాని చుట్టూ అభ్యాసీల కాలనీ కొరకు ప్రతిపాదన ఉంది.

జనవరి 25వ తేదీ, ఆదివారం, మంచిరియల్‌లోని శిక్షణా సంస్థలో జరిగిన మొదటి సత్సంగ్‌కు, పరిసర కేంద్రాల నుండి సుమారు 200 మంది అభ్యాసీలు హాజరైనారు. A.P. ఉత్తర ZIC, మరికొందరు అభ్యాసీలతో, హైదరాబాదు నుండి ఈ సమావేశానికి వచ్చారు.

మంచిరియల్ తర్వాత క్రొత్తగా ఏర్పడిన "గోలేటి" కేంద్రంలో సమావేశం జరిగింది. అతి స్వల్పకాలంలోనే ఇక్కడ 20మంది అభ్యాసీలు చేరారు. ప్రాంతీయ గని యాజమాన్యంనుండి ప్రోత్సాహకరమైన మద్దతు ఉంది. మిషన్ భవిష్యత్ కార్యక్రమాల కోసం ఒక పాతభవనాన్ని సిద్ధం చేస్తున్నారు.

గోలేటిలో సత్సంగము తర్వాత, అభ్యాసీలందరూ బెల్లంపల్లి ఆశ్రమానికి వెళ్ళారు. బెల్లంపల్లి సత్సంగ్‌లో 80 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. వీరంతా రాత్రికి గోదావరిఖనిలో బస చేశారు.

జనవరి, 26వ తేదీ ఉదయం గం.6-30 నిIIలకు గోదావరిఖని ఆశ్రమంలో సత్సంగ్ జరిగింది. అల్పాహారము తర్వాత, అందరూ గోదావరి నది ప్రక్కనే ఉన్న జైపూర్ ఆశ్రమ స్థలానికి వెళ్ళారు. ప్రకృతి ఒడిలో, రావిచెట్టు, వేపచెట్ల నీడలో ఉదయం 10 గంటలకు సత్సంగ్ జరిగింది. మాస్టరుగారి ఉనికితో ఆ ప్రదేశము కంపించింది.

## జమ్ములో, అధ్యాపకుల శిక్షణా కార్యక్రమము

2008, డిసెంబరు 27వ తేదీ, సహజమార్గాన్ని గురించి, సంఘములోని అన్ని వర్గాల వారితో మాట్లాడగల ఉపాధ్యాయుల వికాసము కొరకు, మూడు రోజులు అక్కడే ఉండే విధంగా శిక్షణా కార్యక్రమము జమ్ములో నిర్వహించబడినది. 24 మంది దీనిలో పాల్గొనుటకు పేర్లు నమోదు చేశారు (అందులో 7గురు ప్రిసెప్టర్లు). వీరందరూ జమ్మూ-కాశ్మీర్ మరియు హిమాచల్ ప్రదేశ్ నుండి వచ్చినవారు. ప్రతి ఒక్కరికి తయారయి మాట్లాడేందుకు, టాపిక్ ఒక వారము ముందుగా ఇవ్వబడినది. ఢిల్లీ నుండి వచ్చిన నల్గురు అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు పాల్గొన్న వారితో మాట్లాడి వారిలోని గుణదోషాలు విశ్లేషించి, సరిదిద్దుకొని, అభివృద్ధి చేసే అవకాశాన్ని తెల్పారు. సహజమార్గాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడానికి, ఈ శిక్షణా కార్యక్రమము ఎంతో ఉపయోగకారి అని పాల్గొన్నవారు అభిప్రాయ పడ్డారు. దీనితోపాటు ఎంతో ఆధ్యాత్మిక లబ్ధి కూడ లభిస్తుంది.



శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
కాంతి కేంద్రాలు
మార్చి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 2











## షాజహాన్‌పూర్ ఆశ్రమం

షాజహాన్‌పూర్ ఆశ్రమ నిర్మాణము, బాబూజీగారు, ఫతేఘర్‌లోని వారి గురువు లాలాజీ మహరాజ్‌గారికిచ్చిన ప్రేమకానుకలలో ఒకటి. సరియైన స్థలము సేకరించుటనుండి, ఆశ్రమ నిర్మాణము వరకు, బాబూజీ ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. ఒక చలువరాతిపై, "షాజహాన్‌పూర్ – సహజమార్గ పద్ధతి పుట్టిన స్థలము" అని వ్రాయించి దానిని స్వయంగా, ఆశ్రమ స్థలంలో నాటించారు. ఆశ్రమము, షాజహాన్‌పూర్ రైల్వేస్టేషను నుండి 8 కి.మీ. దూరములోను, బస్‌స్టేషను నుండి 7 కి.మీ. దూరములోను ఉన్నది.

షాజహాన్‌పూర్ ఆశ్రమం 15 ఎకరాల విస్తీర్ణములో, షాజహాన్‌పూర్-హార్దోయ్ రోడ్డు మరియు 24 నంబరు జాతీయ రహదారి కూడలి వద్ద నున్నది. ఆశ్రమ ధ్యాన మందిరము "ధ్యాన్ కక్ష్" 1973-1976 సంవత్సరాల మధ్య బాబూజీగారి పర్యవేక్షణలో నిర్మించబడినది. 1976, ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన బసంత్ ఉత్సవములో బాబూజీ తన గురువైన లాలాజీ మహరాజ్‌గారికి ఈ ధ్యానమందిరాన్ని లాంఛనప్రాయంగా అంకితం చేశారు.

ధ్యానమందిరంలో 800 మంది కూర్చునేందుకు వీలున్నది. దానికి తూర్పువైపున ఒక స్టేజి (Stage), మూడు వైపుల ఆవరించిన వరండాలు ఉన్నవి. డయాస్ (Dais) వెనుకనున్న గోడపై, మిషన్ చిహ్నము, రంగుటద్దములో (బిగించబడి) పొదగబడియున్నది. దీనిని కెనడా అభ్యాసి విరాళముగా ఇచ్చారు. ఈ చిహ్నము తూర్పు వైపున ఉండుటచేత, సూర్యోదయముతో, రంగులు మారుతూ కన్పించును.

నేలపై పరచిన ఆకుపచ్చ చలువరాయి, ఎంతో ఆకర్షణీయంగా నున్నది. దీనిని, అహమ్మదాబాదు సమీపములో నున్న అంబాజీ హిల్స్ నుండి తెప్పించారు. చలికాలంలో వెచ్చగాను, వేసవిలో చల్లగాను ఉండేట్లు, ఈ హాలు సహజరీతిలో డిజైన్ చెయ్యబడినది. హాలు వెలుపల చుట్టూ ఒక ప్లాట్‌ఫారమ్ (Platform) ఉన్నది. దీని నేల ఎఱ్ఱ ఆగ్రా రాయితో వేయబడినది. గోడలు తెల్ల ఆగ్రా రాయితో కప్పబడినవి.

రెండంతస్థుల భవంతిలో క్రింది భాగములో రెండు పడకటింట్లు ఉన్నవి. ఒకటి సోదరులకు, మరొకటి సోదరీలకు, మొదటి అంతస్థులో 14 గదులున్నవి. ఈ 14 గదులలో ఒకటి బాబూజీగారి తండ్రి రాయ్ బహదూర్ శ్రీ బద్రీప్రసాద్‌జీ గారి జ్ఞాపకార్థము, బాబూజీ గారిచ్చిన విరాళము. మరొకటి చారీజీ తమ తల్లి జానకిగారి జ్ఞాపకార్థము.

ఆశ్రమంలో బాబూజీ మహరాజ్‌గారి సమాధి స్థలము, విశాలమైన వంటగది మరియు భోజనశాల గలవు. ధ్యానమందిరాని కిరువైపులా బాబూజీగారి కాటేజి మరియు మాస్టరుగారి కాటేజి (Cottage) ఉన్నవి.

ఆశ్రమానికి పడమర వైపునున్న రెండు సింహద్వారాలకు మధ్య వైభవోపేతమైన త్రిభుజాకార స్థూపముపై మిషన్ చిహ్నము ఎఱ్ఱరాతితో చేయబడి ఉన్నది. ఇది రాగిరేకుతో కప్పబడి ఉన్నది. చుట్టూ రంగునీటి ఫౌంటెన్‌లు గలవు. ఫౌంటెన్‌కు నాల్గువైపులా నున్న ఆర్చీలు (Arches) శిల్ప నైపుణ్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి.

ఆశ్రమ ఆవరణలో ఆకుపచ్చటి లాన్లు (Lawns), వృక్షాలు, పొదలు, మొక్కలు అన్ని వైపులా ఉండటంతో అనేక రకాల పక్షులు వస్తుంటాయి. బాబూజీ మహరాజ్ నాటిన కడిమి చెట్టు 33 సంవత్సరాలుగా వర్ధిల్లుతూనే ఉంది.





**To subscribe to this Newsletter please visit**
**http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp**
**For feedback, suggestions and news articles please send email to**
**in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This Newsletter is intended exclusively for the members of SRCM.